# వింతలోకం

“గంధర్వుడు”

ఆవేళ పత్రికకోసం లేదా, రామారావుకోసమో ఎదురుచూస్తూ కూర్చున్నాను ఎంచేతంటే రామారావైనా, పత్రికైనా ఒకటే. అడ్వర్‌టైజ్‌మెంట్ల గాయకు తాజా వార్తలక్రింద కాళీస్థలం వరకూ ప్రతిదీ వొప్పజెప్పగల మనిషివాడు. ఆవిడ ఉదయం పనులలో నిమగ్నమై వుంది. ఆమె లోకం అంతవరకే పరిమితమై ఉంది. అలాగు ఆలోచిస్తే, ఎవరి లోకపు పరిమితులు వాళ్ళకే వుంటాయి గావును! యుద్ధాలు చేసేవారికి ప్రపంచమంతా యుద్ధరంగంగా కనపడవచ్చు. సెక్సు సినిమాలు చూసేవారికి ప్రపంచం అంతా అందగత్తెలతో నిండివున్నట్టు తోచవచ్చు. రాష్ట్రీయ రాజకీయాలలో మునిగితేలే వారికి, ఇంకోలోకం కనపడకపోవచ్చు.

నాకైతే, ప్రొద్దున్నే పత్రిక చదవడం, పదిగంటలు కాగానే కాసిని మెతుకులు వేడి ఆరకుండా తిని బ్యాంకికి పరిగెత్తటం; ఐదుగంటలకు తిరిగి, ఇల్లూ, భార్యా; తప్పిజారి ఒక్కొక్కనాడు సినిమా - ఇంతే!

ఎనిమిది గంటలు అయింది. పత్రిక యింకా రాలేదు. రామారావు రొప్పుతూ రోజుతూ పరిగెత్తుకొచ్చాడు. వాడి చేతిలో పత్రిక నలిగిపోయి, ఓమూల చినిగిపోయి కనిపిస్తోంది.

రామారావు నన్ను కుర్చీలోనుండి భుజం పట్టుకుని లేవనెత్తి నిల్చోబెట్టి, “ఏరా! ఏమిటి ఇంకా ఇక్కడ కూర్చున్నావా? మామూలు ధోరణిలోనే వున్నావా?...ఏం చేస్తున్నావురా... నువ్వు? ఈమూల ఓ కొంకిగా కూర్చుని జపం చేస్తున్నావా - లోకం మునిగిపోతూంటేనూ?” అన్నాడు; రాజకీయ నాయకులు అప్పుడప్పుడు ఉద్రేకం పుట్టి ఇట్లానే ఉపన్యసిస్తూ వుంటారు. ఆ జాడ్యం వీడికీ పట్టుకుందేమోనని, “అంత విశేషం ఏముందేం—ఆ పేపర్లో?... అన్నట్టు పేపరు ఇవ్వాళ బ్లాక్‌మార్కెట్లో అమ్మారటగా! మూడో యుద్ధం ప్రారంభించారేమిటి కొంపతీసి?” అని అడిగాను ఒక్క గుక్కన.

రామారావు ఏదో అనబోతూవుంటే మా ఆవిడ కాఫీ పట్టుకొచ్చి రామారావుముందు టేబుల్ మీదపెట్టి, తలుపు చాటుకుపోయి నుంచుంది.

రామారావు కాఫీ గ్లాసు తీసుకోకుండా, పత్రికపై శీర్షిక మాత్రం చదివాడు. “ఖగోళంలో నిర్విరామంగా తిరుగుతూన్న గ్రహాలలో భయంకర సంచలనం.”

అప్పటిదాకా నిర్లక్ష్యంగా వున్నాను గాని, ఈమాట వినగానే ఉలిక్కిపడి “ఏమిటి? పూర్తిగా చదువు” అన్నాను. పత్రిక మొదటిపేజీ అంతా ఈ వార్తకు సంబంధించే వున్నది.

రామారావు నన్ను ఎగతాళి చేస్తున్నట్టు ఒక చూపు చూసి చదవసాగాడు. “బొంబాయి, కలకత్తా, మద్రాస్, చికాగో, లండన్, మాంచెస్టర్, బెర్లిన్, పారిస్, మాస్కో, టోకియో; చుంకింగ్ మొదలైన ప్రధాన నగరాలలో గల నక్షత్ర పరిశోధనాలయాలలో కొన్ని సూక్ష్మమైన వాతావరణ సూచక యంత్రాలు గతరాత్రి అకస్మాత్తుగా ఆగిపోయినాయి. ఇవి ఇలా ఆగిపోవడం భూమ్యాకర్షణమీద సూర్యునికిగల ప్రభావం తగ్గటాన్ని నిరూపిస్తున్నదని ప్రపంచ విజ్ఞానవేత్తలు భావిస్తున్నారు. ఇందుకు కారణం ఇంకా బోధపడకపోయినా, ఈ పరిస్థితివల్ల భూమికి, సౌరకుటుంబంలోని ఇతరగ్రహాలకీ, వాని ఉపగ్రహాలకి అత్యంత ప్రమాదం సంభవించగలదని నేడు స్టాక్‌హోంలోని విఖ్యాత శాస్త్రజ్ఞులు ప్రకటించారు. విజ్ఞాన శాస్త్రజ్ఞుల్లోకల్లా అగ్రగణ్యుడూ, ఖగోళ పరిశీలనలో నిపుణుడూ ఐన డా॥............నేడు చికాగోలో ఈ పరిణామాల కారణాలు వివరించాడు, సూర్యునికి కొన్ని కోట్ల మైళ్ళ దూరంలోఉన్న ఒక నక్షత్రం ఊహించరాని కొన్ని కారణాలవల్ల సూర్యునివైపుగా రావడంవల్ల, ఆ నక్షత్రపు ఆకర్షణకిలోబడి, సూర్యుడు అతివేగంగా ఖగోళంలోకి పారిపోతున్నట్టు కనుక్కోబడింది. సూర్యుడు ఇప్పటికే ఆ నక్షత్రంవైపుగా ప్రయాణం చేస్తూ, తనచుట్టూ పరిభ్రమిస్తూన్న గ్రహాలనుగూడా లాక్కుపోతున్నాడు. కాని, సూర్యునిఆకర్షణ శక్తికి పరిమితి నిర్ణీత స్థానం ఉన్నవి. ఆ స్థానాన్ని సూర్యగోళం కొద్దిరోజులలో దాటుతుందని అంచనా వేయబడింది. ఇందువల్ల సౌరకుటుంబంలోని గ్రహాలన్నిటిలోనూ ‘జీవం’ తో కలకలలాడుతూవున్న భూమికి ముఖ్యావసరమైన ఉష్ణం క్షణంక్షణం తరిగిపోతూవున్నది; రెండుమూడు రోజులలోగాని, వారంరోజులలోగాని భూమిపై అతిభయంకరమైన మంచు తుపాను సంభవించగలదని ఊహించబడుతున్నది. లక్ష సంవత్సరాలక్రితం భూమికి ఇలాటి హిమయుగం గడచింది. ఈ పరిస్థితుల్లో మనుష్యులు బతకడం అసంభవం.”

రామారావు, పత్రిక చదివి వినిపించి, “పద; ఇవ్వాళ, ఆలిండియా రేడియో గంటకొక్కసారి ఈవార్తల్ని వినిపిస్తుందిట. ఇక్కడేం జేస్తావు. పద” అన్నాడు.

మేం బయల్దేరబోతూంటే మా ఆవిడ “ఏమండి, ఇల్లూ వాకిలీ ఏంగావాలండి ఇట్లా వొదిలేసిపోతే?” అని ఏడుపుగొంతుతో అంది. దానికీ దిగులుగానేవుంది యీ సమాచారం విన్నతర్వాత.

నేను ఎక్కడలేని ఫిలాసఫీ ఉపదేశించకపోతే ఆవిడ ప్రాణం నిలిచేట్టు కనిపించలేదు. “చూడూ...పిచ్చిదానా! ప్రపంచంలో జీవకోటి యావత్తూ నశించే ఈ సమయంలో నువ్వెవరూ, నేనెవర్ని! ఇల్లేమిటి? వాకిలేమిటి?...అది సరేగానీ వంట తొందరగా కానియ్యి...” అని మామూలు ఫిలాసఫీచెప్పి రామారావువెంట బయల్దేరా. వాతావరణంలోని విచిత్రమైన మార్పు బయట అడుగుపెట్టింతర్వాతగాని బోధపడలేదు. అది మండువేసవి. అప్పుడు ఉదయం 9 గంటలు. ఎండ నెత్తిమాడకొట్టవలసింది. కాని, శీతాకాలపు సాయంత్రంలాగా చలి వేస్తూవుంది. రామారావు నేనూ ఒకర్ని ఒకరం ఐదునిమిషాలపాటు నిర్ఘాంతపోయి చూసుకున్నాం. మళ్లీ ఇంట్లోకివెళ్ళి రెండు ఉలెన్ స్వెటర్లు తొడుక్కుని బయల్దేరాం. చలిగాలి ఈ చెవులోంచి ఆ చెవులోకి కొడ్తోంది.

## 2

ఏ క్షణాన ఈ లోకం హిమపాతానికి గురయి నశిస్తుందో అన్న భీతితో తలొంచుకు నడుస్తున్నాం. ఈ గ్రహాలు ఒకదాన్తో ఒకటి ఢీకొని ముక్కలై పోతా

యేమో! మానవుడు లక్షల సంవత్సరాలుగా విశేష శ్రమకోర్చి నిర్మించిన ఈ నాగరికత యిలా ధ్వంసం కావల్సిందేనా? భీకర జంతు సముదాయాన్ని ఎదుర్కుంటూ, నశిస్తూ, మధ్యమధ్య భూకంపాలు అగ్ని ప్రమాదాలు తప్పించుకుంటూ, మానవుడు మెల్లిగా అనంత కాలపరిణామంలో తన మృగప్రకోపాల్ని అణచుకొని, సహనమూ సాంఘికబుద్ధి అలవర్చుకుని నిర్మించిన ఈ నాగరిక సౌధం చిహ్నమైనా మిగలకండా నశించవలసిందేనా!

రామారావు ఆకాశం వేపు చూశాడు. నేనూ చూశాను. సరిగ్గా అదే క్షణాన ఈ భూమిమీద కొన్ని లక్షలమంది వివిధ ప్రదేశాల్లో అలా చూస్తూ వుండి వుంటారు. ఆకాశం నీలంగానూ నిర్మలంగాను ఉంది కాని - ఏవో విపరీతమైన కాంతులు అటూ ఇటూ ఊహాతీతమైన వేగంతో సంచరిస్తున్నాయి సూర్యుడు నడినెత్తిమీద ఉన్నా, తాపమూ లేదు, వెనకటంత కాంతీ లేదు. ఏమిటో ఈ ప్రళయం!

సరిగ్గా రేడియోలో ఇదే పదం వినిపించింది. పెద్ద బజారంతా కిక్కిరిసి వుంది. ప్రజలు ఆదుర్దాగా, కళ్ళు పెద్దవి చేసుకుని రేడియో లౌడ్ స్పీకర్లని చూస్తూ వొళ్ళంతా చెవులు చేసుకొని వింటున్నారు. వాళ్ళల్లో నే నెరిగినవాళ్లెంతోమంది వున్నారు గౌరవనీయులైన పెద్దలూ, ఇతరుల్ని లెక్కచెయ్యని వాళ్ళూ, వ్యాపారంలో లక్షలార్జించిన లక్ష్మీపుత్రులూ దేవాలయాలకి ఆస్తులు రాసిచ్చిన పుణ్యాత్ములూ అందరూ, అన్నిరకాల గర్వాలూ విడిచి ప్రళయంకోసం ఎదురుచూస్తున్నారు. ఈ నిలవ చేసుకున్న ఆస్తినీ, గాచుకున్న డబ్బునీ, కట్టించుకొన్న మేడల్ని పోషించుకొన్న యౌవ్వనాన్నీ, భార్యల్ని - ప్రళయానికి అర్పించక తప్పదని దిగులుపడుతూ నుంచున్నారు. రేడియో చెబుతూవుంది: "భూమికీ ఇతర గ్రహాలకీ సంభవించనున్న ప్రమాదం అనుకున్నదానికన్నా ఇంకా దగ్గరపడిందని తెలుస్తున్నది. సూర్యగోళం విశ్వాంతరాళంలోకి పారిపొయ్యే వేగం ఈ వేళ మరీ హెచ్చిందని తెలుస్తున్నది. బ్రిటన, ఫ్రాన్స్, అమెరికా సంయుక్త రాష్ట్రాలూ, రష్యా, చీనా, ఇండోచీనా ప్రభుత్వాల అధిపతులు నేడు ఉదయం చర్చించి ఇండోచీనా యుద్ధాన్ని ఆపివేశారు. అనుక్షణమూ యూరప్ నుంచి భయానకమైన వార్తలు వొస్తున్నాయి. అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సలహా యూరసియాన్, అమెరికన్, రష్యన్ ననుసరించి, రాజ్యాలూ, ఇంకా ఉత్తరధృవ ప్రాంతంలోని దేశాల ప్రజలూ, నాయకులూ, విమానాల్లో దూరప్రాచ్యానికి పారిపోయి వస్తున్నారు. యూరప్ ఆకాశం అంతా విమానాలతో నిండిపోయింది. ఇంగ్లండ్ ఉత్తర భాగంలోనూ, స్కాట్లాండ్‌లోనూ మంచుకుపాను అప్పుడే ప్రారంభమైంది. ఉత్తర ధృవప్రాంతానికి సమీపానగల ప్రదేశాలన్నీ ప్రాణి నిలవడానికి వీల్లేనిభయంకర హిమపాతానికి లోనయినాయిఅని తెలుస్తున్నది. దూరప్రాచ్యంలో ఏ ప్రాంతం నివాసయోగ్యం అన్న విషయం అతి రహస్యంగా వుంచబడింది" రేడియో వార్తాప్రసారం పూర్తికాగానే ప్రజాసమూహం కలవరపడుతూ తమఇళ్లకుపోతున్నారు. పదేసిమంది గుంపులుగా కలిసి రొటీన్ పనులు మరిచిపోయి ద్వేషాలూ స్వార్థాలూ వొదులుకుని ఏమిటి - ఏం జరుగుతుంది? ఇందులోంచి తప్పించుకొనేమార్గం లేదా? అని ఆలోచిస్తున్నారు.

మే మిద్దరమూ ఆకాశంవేపు చూస్తూ, మనస్సుకూ ఊహాలకీ అందని ఈ అనంత విశ్వాన్ని గురించి ఆలోచిస్తూ, మా మిడిమిడి జ్ఞానాన్ని మాచుట్టూ చేరి వింటున్న పదిమందికీ పంచిపెట్టుతున్నాం. ఆకాశం ఎక్కడికక్కడ నల్లబడుతూవుంది. గాలి హోరు ఎక్కువ అవుతోంది. గగనపథమంతా ఏవో విచిత్ర గతులతో, విపరీత వేగాలతో ప్రయాణించే నెబ్యూలాలతో గందరగోళంగా వుంది ఏక్షణాన వుత్పాతం జరుగుతుందో నని వొళ్ళు గగుర్పొడుస్తూవుంది.

మేము ఒక హోటల్లోకి వెళ్లి కణకణలాడుతూన్న కుంపటిదగ్గిర కూర్చున్నాం. బయట ఏదో ఘోష వినపడుతోంది. కొండలు కరుగుతున్నప్పుడూ, సముద్రాలు పొంగినప్పుడు ఇలాంటి శబ్దాలే వినిపిస్తాయేమో! రామారావు మెల్లిగా రామనామస్మరణ ప్రారంభించాడు. నాకు నవ్వొచ్చింది.


"ఎందుకూ నవ్వుతావు!" అని గదిమాడు రామారావు.

నాకు చాలా కసిగావుంది. "ప్రపంచములో జీవరాసులు అన్నీ అంతమయ్యే ఈ ప్రళయంలో నీ ఒక్కడి పాపాలుమాత్రం పోవాలని నువ్వు రాముణ్ణి ప్రార్థించటం చాలా ఆశ్చర్యంగావుంది! ఇన్ని లక్షల జీవరాసుల్లో, మానవుడే పాపాలూ, పుణ్యాల లెక్కలు తయారుచేస్తూ శిక్షలు విధిస్తూ, తనని సృష్టించిన సంగతివిశవల్ని మాత్రం క్షమిస్తూ కూర్చోవటమేనా నీ రాముడికి వుద్యోగం? దేవుడు దుష్టుల్ని మాత్రమే శిక్షించాలనే నియమం గలవాడైతే, ఈ ప్రళయం ఏమిటి? చెప్పు!" అని నిలదీశాను.

రామారావు కొంచెం ఆలోచించి, "ఏవరి కర్మ కెవరు కర్తలురా? ఇలా జరగవలసి వుంది - జరుగుతోంది!" అన్నాడు నిక్కచ్చిగా.

"అలాగని - పాపం చేసినాణ్ణి చెయ్యనియ్యవేం? చచ్చేవాళ్ళ చావనియ్యక మంగులకోసం మంత్రాలకోసం పరిగెడతావేం? కొత్త అర్థం తిరిగేటప్పటికి కర్మ అని దూసుకుంటావ్! ఛత్" అని వాదనకి ఫుల్ స్టాప్ పెట్టి "పద, ఇంటికి పోదాం. చలి ముదురుతోంది. మంచు తుపాను ఏనిమిషాన ముంచుకువస్తుందో! ఆఖరుసారిగా ఇల్లూ వాకిలీ ఒకసారి చూసుకోవాలి. లే! ఈ గాలి ఇంకా ఎక్కువ ఐతే మనం బయటకైనా వెళ్ళలేం" అన్నాను. రామారావు మాట్లాడకుండా బయలుదేరాడు. వాడికింకా పెళ్ళి కాలేదు. ... గూరవు బంధువులున్నారుగాని ... వాళ్ళెవరూ లేరు ... వుంది. వాడికి చిన్నప్పటి ... - జీవితం

రొమ్ము దగ్గు







దగ్గులు, జలుబులు, గొంతు పుండ్లు, బ్రాంకైటిస్, ఉబ్బస మింకా మున్నగునవి ప్రమాదకరమైనవి. శ్వాస విరోధం వున్నదని పెప్సులో తొలగించండి. పెప్స్ ఉచ్ఛ్వాస నిశ్వాసాలను సులభతరం చేస్తుంది. పెప్స్‌లోని ... ఔషధ సారములు రొమ్ము, ... ఊపిరి తిత్తుల అంతర్భాగాలలోనికి పోతాయి ... పెప్స్ సత్వరంగా దగ్గును నివారించి, ... క్రిములను సంహరించి, ... గొంతుకకు, ... కలిగిస్తుంది పెప్స్ ... దని వైద్యులు ...

పెప్స్ సేవించండి.

PEPS



క్రిమి సంహారకమైన గొంతు, రొమ్ము బిళ్ళలు.

మద్రాసు ... కంపెనీ

# ★ వింతలోకం ★

మీద! పెళ్ళిచేసుకోవాలనీ, పిల్లల్ని గనాలనీ, లోకాన్నేదో ఉద్ధరించాలనీ బోలెడు ఆదర్శాలతో ఎప్పుడూ కలవరిస్తూండేవాడు. అవన్నీ ఏమైనాయి ఇప్పుడు! నాకు మాత్రం! - నాకూ కోర్కెలున్నై. నా కొక్కడికేనా! లోకంలో ప్రతివాడికీ; సనాతనుడు లగాయతు సంసారివరకూ, మెక్ఆర్థర్ మొదలుకొని మావూరిమునిసిపల్ వుద్యోగులవరకూ అందరికీ తీరనికోర్కెలున్నాయి అవన్నీ ఏమైనాయి! ఒక్క ప్రళయంతో పోవల్సిందేనా? వీల్లేదని ఘోషిస్తున్నాం. కాని! వినేదెవరు? యుద్ధ ప్రేరకులూ, శాంతిప్రియులు, పాపులు, పుణ్యాత్ములూ, జర్నలిస్టులూ, సైంటిస్టులూ, ప్రధానమంత్రులూ, అందరూ ఒక్కసారిగా,...నశించవలసిందే!

ఆలోచనలు తెగవు. కాని, మెల్లిగా తెంచుకుని ఇంట్లోకొచ్చి పడ్డాం. మాఆవిడ తలుపు తీసింది. మళ్ళీ తలుపుమూసేందుకు మేంముగ్గురం బ్రహ్మప్రయత్నం చెయ్యాల్సి వొచ్చింది. పైశాచికంగా వీస్తోంది గాలి. అప్పటి కింకా సాయంత్రం మూడుగంటలన్నా కాలేదు - అయినా చీకటి దట్టంగా వ్యాపించింది. భోజనానికి కూర్చుంటూ రామారావు నావేపుతిరిగి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. నాకూ విచారం ఆగలేదు. పైకి ఎవ్వరం ఏడవలేదుగాని ఆరాత్రల్లా విపరీతంగా భయపడుతూ కూర్చున్నాం. బైట హోరుగాలి. ఆకాశంలో గందరగోళం క్షణం క్షణం అధికమౌతూంది. ఆరాత్రి ఈ విశాలమైన సుందరప్రకృతిలో నివసించే ప్రతివ్యక్తి ఘోరసంఘు మరణాన్ని ఎదురుచూస్తూ మేలుకుని కూర్చున్నాడు. ఉన్న మహారాజులు విమానాల్లో రాకెట్లల్లో దూర ప్రాచ్యంలో గల ఏదో రహస్యప్రదేశానికి వెళ్ళిపోతున్నారట. స్వార్థం. మనిషి అంతరించేవరకూ స్వార్థంనశించదుగావును. కాని ప్రతివాడికీ, తనొక్కడేగాక, తనతోటి ఇంకా చాలామందిపోతున్నారు. అనే జిజ్ఞాసవల్ల ఆ ఉపశాంతి ఏర్పడుతోంది!

## 3

గంటలు గడిచి తెల్లవారిందని ఊహించుకుని బైటికి వెళ్ళటానికి ఉద్యుక్తులమైనాం. కొద్దిగా చీకటి తగ్గి వెల్తురు వొచ్చింది తూర్పున. కిటికీ సందుల్లోంచి సూర్యబింబంవైపు ఆదుర్దాగా చూశాను. ఎర్రటి అగ్నిగోళంలా కన్పిస్తూంది. ఇదివరకు గ్రహణంరోజున మసిపూసిన అద్దం పెంకులోచూస్తే అట్లా కనపడేది. గాలి వేగంగాని, చలి ఉధృతంగాని ఒక్క రవ్వ కూడాతగ్గలేదు. పైగా ఎక్కువౌతున్నాయి. కిటికీ సందులోంచి కనిపిస్తున్నంత మేర ఆకాశం అంతటా లెక్కలేనన్ని జాజ్వల్యమానమైన ఉల్కలు —జ్యోతిర్మయమైన నెబ్యూలాలు సమూహంగా నిండి భయంకరంగా వుంది. కొన్ని గంటలసేపు యీ గాలి యింకా యిలాగే వుంటే రక్తం గడ్డకట్టి ఎక్కడి ప్రాణి అక్కడే జడమైపోతుంది. ఇంతలో ఇంకో సంగతి జ్ఞాపకం వొచ్చింది పత్రికలు వొస్తాయా ఇవ్వాళ?...ఎలా వొస్తాయి? కాని రావాలనే కోర్కెమాత్రం పోలేదు. మామూలు మనుషులకన్న పత్రికల వాళ్లు, రైల్వే కంపెనీ వాళ్ళూ సాహసవంతులు కదా? ఎట్లాగైనా ధైర్యం చిక్కపట్టుకుని బజారుకు పోవాలి కాఫీగూడా తాగాలాయె. హోటల్ అయ్యర్లు ఎన్ని ప్రళయాలు సంభవించినా కాఫీ అందిస్తారనిగా —ప్రతీతి!

రామారావు నా పక్కనే కూర్చుని కిటికీలోనుంచి ఆకాశం వేపు చూస్తున్నవాడల్లా - ఉలిక్కిపడి "చూడు...చూడు..." అన్నాడు కంగారుగా. ఒక బ్రహ్మాండమైన తేజోమండలం - భూమిమీదికి అతి వేగంగా వొచ్చి పడిపోయింది. దానివల్ల ఏమైనా ప్రమాదం జరిగిందో లేదో అప్పుడు నేను ఊహించలేదుగాని, అదొక ఉల్క అని మాత్రం పోల్చుకున్నాను. రామారావు మెల్లిగా లేచి నిలబడి "పేపరుకోసమన్నా బజారుకి పోవాలిగదా? కనీసం ఎక్కడైనా రేడియో వినా వినాలా?" అన్నాడు.

"నిజమే" అన్నాను.

మా ఆవిడ, "ఎక్కడికీ పోవద్దండి. మీకు పుణ్యంవుంటుంది..." అని ఏడ్పు లంకించుకుంది. ఆవిణ్ణి అతి కష్టంమీద సముదా



ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.

కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్సు:
కొత్తగూడెం కాలరీస్ కో ఆపరేటివ్ స్టోర్సు.
ఖమ్మమెట్టు ఏజెంట్లు:
మెసర్సు. రాధాకృష్ణ జనరల్ స్టోర్సు, కసబారోడ్డు, ఖమ్మంమెట్టు.

యించి, ఎప్పుడో కొన్న పాలడబ్బా పుణ్యమా అని కొత్త కాఫీ కాయించుకు తాగి రెండుమూడు దుప్పట్లు కప్పుకుని యిద్దరమూ బయల్దేరాం. నీరెండ కాస్తూ వుంది. ఇంచుమించు వెన్నెలలా వుంది. గాలి విసురుకు పూరిళ్లూ, రేకుల షెడ్లూ ఎగిరిపోయినాయి గావును, నిరాశ్రయులైన ప్రజలు డాబాలలో మేడలలో జేరి చలికి వొణుకుతున్నారు. ఏ క్షణానైనా, సంభవించగల మృత్యువుకోసం సిద్ధంగా వుంది జీవకోటి. మాకన్న సాహసవంతులు అప్పటికే బజారులో హోటల్సులోకి జేరారు. రేడియో చాలా గొడవ గొడవగా వినిపిస్తూ వుంది. వాతావరణం సరిగా వుంటేనే అంతంత మాత్రంగా వినిపించే రేడియో ప్రసారాలు విపరీతమైన ఈ గందరగోళంలో సరిగా వినిపించమంటే ఎలా? ఎలాగో...రేడియోలో వినిపించిన మాటల్ని కూర్చుకుని అర్థం చేసుకుంటూన్నాం. అయ్యరు ప్రజలకి వేడి కాఫీ అందిస్తున్నాడు. అదంతా ప్రజలమీద ప్రేమవల్ల కాకపోవచ్చు. కాని - ఏదయితేం? కాఫీ ఇస్తున్నాడు గనక అతన్ని లోలోపల అభినందించాం. భవిష్యత్తు అనేది ఏమీ లేదని స్పష్టమైనప్పుడుకూడా మనిషికి యింకా భవిష్యత్తుమీదగల విశ్వాసానికి ఆశ్చర్యపడుతూ, రేడియో వార్తలు వింటున్నాం.

"దూరప్రాచ్యానికి, వెళ్లాలని బయల్దేరిన యూరోపియన్ విమానాలు, ఉధృతమైన హిమోత్పాతానికి గురై భిన్నాభిన్నమైపోయినట్లు తెలుస్తూంది. ఇప్పటికే ఉత్తర అమెరికా, యూరోప్, ఇంగ్లండ్, రష్యా, చైనాల్లోని ఉత్తర ప్రాంత భూభాగాలు దట్టమైన మంచుతో కప్పబడిపోయినాయి..సోదరులారా! మీకు దగ్గరలో కొండగుహలు ఉన్నట్లయితే తక్షణం వాటిల్లోకి వెళ్ళిపోండి. బతికితే బతకవచ్చు. కాని నిశ్చయంగా చెప్పలేము. వెళ్ళండి...ఢిల్లీ నుంచి రేడియో ప్రసారం ఇంతటితో విరమిస్తున్నాం..."అరక్షణంసేపు ఆగిపోయిన రేడియో గొంతుక మళ్ళీ అరంభించింది: "హిమాలయ పర్వతశ్రేణినుండి విపరీతంగా వీస్తున్న మంచుతుఫానువల్ల గంగా సింధు మైదానం, దట్టమైన మంచు పట్టి,..." రేడియో ప్రసారం ఆగిపోయింది.

## 4

మనుష్యులు, గందరగోళంగా పారిపోతున్నారు ఈ క్షణంలో వీళ్ళకి ఏ ఆశయమూ, ఆదర్శమూ లేవు. ఎక్కడికి పోవాలో ఏం చెయ్యాలో తెలియదు. అక్కణ్ణించి పారిపోవటమే వాళ్ళ లక్ష్యంగా వున్నట్లు కనిపిస్తోంది. అందరు సమానంగా పరిగెడుతున్నారు. దిక్కు బలం లేనిముసలివాళ్ళూ, చిన్న పిల్లలూ, అనాథలు వొగర్చుకొంటూ, నడుస్తున్నారు; చీకటి, ఆకాశంనిండా విచిత్రమైన కాంతులు; ఎర్రని సూర్యుడు కొడిగట్టిన దీపంలా కనిపిస్తున్నాడు. గుడ్డివెన్నెలలా వుంది ఎండ. ఊళ్లకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. ఎవరికి వారు మృత్యువునుంచి తప్పించుకోవాలని పారిపోతున్నారు.

వాళ్ళని వెంబడిస్తున్న ఆ మృత్యువుకి మాత్రం తరతమభేదాలు లేవు. కులాలు, తెగలూ, జాతులూ ఖండాలూ, అనే భేదం లేకుండా, ఆసన్న మృత్యువు నుండి, తప్పించుకోవాలని కాలాన్ని దూరంతో జయించాలనో లేక దూరాన్ని కాలంతో జయించాలనో పరిగెత్తుతున్నారు అంతా! బలహీనులు, రోగిష్టులు, బాలింతలూ, మృత్యుదేవతకి మొదటే బలిఅయిపోతున్నారు. మంచు కురుస్తూ, ఇప్పుడూ, కోస్తూనూ, హిమమయంచేస్తున్నది. పక్షులు ఎగిరేవి ఎగురుతున్నట్టే నేలక్కూలిపోతున్నాయి.


ఉత్తరాన్నించి, మంచు తుఫాను సాగింది. ఇక... యీ నాగరికత, యీ అటంబాంబులు, నూట ఇరవైఐదు అంతస్థుల మేడలు, కోటీశ్వర్లు వుత్తమ సంస్కృతులూ, ఉద్గ్రంథాలు, అన్నీ సమాధే!


నేనూ రామారావు జనసమూహంలో విడిపోయ్యాం. నేను, పరిగెత్తుతున్నాను. భార్య ఏమైందంటారా?...ఏమో! నాకేం జ్ఞాపకంలేదు. నేనుమాత్రం ఆ జనసముద్రంలో పడి అక్కడికి పదిమైళ్ళ దూరంలోవున్న కొండకేసి పరిగెత్తుతున్నాను.

ఏదీ మిగలనప్పుడు స్మృతి మిగులుతుంది. అన్నీ పోయినా జ్ఞాపకాలు నశించవు. ఆ కొండగుహ చేరుకున్న నిమిషం వరకూ నాకు బాగా జ్ఞాపకం వున్నది.....అప్పుడు సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఉత్తర దిశ అంతా నల్లగా, మంచుగోడ ముద్ద కట్టినట్లుంది.

## 5

నేను మెల్లిగా మేల్కొన్నాను. సంవత్సరాలతరబడి పేటికలో ఉంచిపారేసిన శవం, మేల్కొంటే ఎలా వుంటుంది? - అట్లా వుంది నాకు. వెచ్చని సూర్యరశ్మికి చుట్టూ కొండల్లా పేరుకొనివున్న మంచు కరిగి కృష్ణలై, గోదావరులై ప్రవహిస్తోంది. గుహలోకి కొద్దికొద్దిగా వేడీ వెలుగూ వస్తున్నాయి. గుహాద్వారందగ్గిర మంచు కరిగిపోయి బయటి ప్రపంచం కనిపిస్తోంది. చూపుమేరంతా ఒకటే తెల్లని మంచు మైదానం. ఎండకాంతికి వెండిలా మెరుస్తోంది నేనిందులో ప్రవేశించేప్పుడు ఎటు





మండు టెండలో

హిమాచల ప్రదేశ్‌లో సరుకుల రవాణా     ఫోటో పెండ్యాల (ప్రకాశరావు పాలెం)

## ★ వింతలోకం ★

కంటె సుందరప్రకృతి వుండేది! మైళ్ళ తరబడి పంటపొలాలు, ఇళ్ళువాకిళ్ళు, పుష్టికరమైన మనుషులు, అందమైన ఆడవాళ్ళు, ముద్దొచ్చే పిల్లలు, ప్రశాంతంగా జీవిస్తూ, తిండికోసం బట్టకోసం, ఒకరితో ఒకరు పోటీలు పడుతూ, స్వార్థాలతో నశిస్తూ, అబ్బ ఎన్ని రకాలు!

అదంతా ఇప్పుడు ఒక కలలాగు తోస్తోంది, నేనిక్కడికి వచ్చి ఎంతకాలమైంది? తిండి లేకుండా ఇంతకాలం ఎట్లా బతకగలిగాను? నా వందప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పగలరు? మెలుకువ వచ్చింది, ఆకలి తగుల్కుంది మైకంలో వున్నంతసేపు ఆకలి లేదు మనస్సు పనిచెయ్యడం మొదలు పెట్టగానే, జీర్ణకోశంకూడా మేల్కొంది కాబోలు. మెల్లగా రాతిగోడ నానుకుని లేచి నుల్చున్నాను మొదట్లో కాళ్లు చేతులు, నెత్తురుగడ్డకట్టినందువల్ల సరిగ్గా స్వాధీనం కాక అవస్థపడ్డాను .. నేనొక్కణ్ణేనా? . ఇంకెవ్వరూ లేరా? ఇంతకన్న మరణమే మేలు ఎవరైనా కనీసం ఒక్కరైనా తోడులేకుండా బతుకు భరించటం ఎలా? ఈ ఒంటరితనం ఎంత దుర్భరం!

హఠాత్తుగా సన్నగా మాటలు, అడుగుల చప్పుడూ వినిపించాయి చప్పున వెనక్కి తిరిగి చూశాను అక్కడొకరు అక్కడొకరుగా ఐదుగురు వ్యక్తులు లేచి నాకు మల్లే తడుముకుంటూ గుహాద్వారందగ్గిర కొస్తున్నారు

గుహాద్వారంబయట రాతిబండలు క్రమంగా కడిగినట్టు పరుచుకుని వున్నాయి ఎండలో కొంత సంచారం చేసేగాని రక్తప్రసారం బాగా నడవదని తోచింది. నావెనకాల వస్తున్న ఐదుగురూ మౌనంగా విచిత్రచూపులు చూస్తూ, గుహబైటికి వచ్చి బండలమీద కూర్చున్నారు వాళ్ళల్లో నలుగురు పురుషులు, ఒక స్త్రీ,

వాళ్ల ముఖవైఖరులు పరీక్షించి నా జ్ఞాపకశక్తినిబట్టి ఒకరూ భారతీయులు కాదని తెలుసుకోగలిగాను వాళ్ళని పలకరించాలి

ఇంతలో అందరిలోకీ ముసలివాడయిన ఒకాయన నన్ను సౌంజ్ఞచేసి పిలిచాడు; నేను మెల్లిగా వాళ్ళ దగ్గిరకెళ్లి కూర్చున్నాను మేం ఒకర్నొకరు చూసుకున్నాం చాలాసేపు మా అందరి కళ్లవెంటా నీళ్లు ధారలు కట్టాయి పదినిమిషాలదాకా ఎవరమూ మాట్లాడలేకపోయాం

అదొక అపూర్వ సమావేశం;

వాళ్ళల్లో ముసలాయన జగత్ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడు నడికారు వ్యక్తి ఒకాయన చైనీయుడు ఇతను డాక్టర్, మూడో ఆయన రష్యను - ఒక సమష్టి వ్యవసాయ క్షేత్రానికి అధ్యక్షుడు నాలుగో ఆయన అమెరికన్ మెకానిక్ ఐదో వ్యక్తి స్త్రీ మంచి రచయిత్రి, ఆంగ్ల దేశీయురాలు

మేం ఒకర్నొకరం పరిచయం చేసుకున్నాం, ఇకపై జీవించటం ఎట్లాగనేది మా అందరికీ తట్టిన మొదటి సమస్య

యూదీయ శాస్త్రవేత్త ఇంగ్లీషులో చెప్పసాగాడు, "నా ఆశ్చర్యం ఏమిటంటే ఇదంతా జరిగి ఓ శతాబ్దంపైనే అవుతుంటుంది కాని మనం ఇంకా బతికున్నాం"

చైనీయ డాక్టర్ అందుకున్నాడు బహుశా "రిఫ్రిజిరేటర్‌లో, ఎయిర్ కండిషన్డు గదిలో వున్నట్టు—మనమీ గుహలో భద్రంగా వున్నామేమో!"

"ప్రపంచంలో చాలాచోట్ల ఇట్లాగే అక్కడక్కడ కొంతమంది యింకా బతికి వుండవచ్చుగద!" అని అడిగాను


జ్యాసైంటిస్టు తన జర్మన్ యాసలో ఇలా అన్నాడు "లేదు అసంభవం మేము ఐదుగురం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఆ హెలికాప్టర్‌లో బయల్దేరేసరికే ఆకాశంలో విపరీతమైన మార్పులు వొచ్చాయి మేము పసిఫిక్ దాటిన రెండుగంటలకల్లా, చంద్రగోళం భూమిమీదికి పడిపోయింది. మా విమానం బలవంతంగా ఇక్కడ దిగిపోయింది ప్రస్తుతం ఆశియాఖండపు దక్షిణ ప్రాంతాలు మాత్రం అదీ చాలా కొద్దిపాటిగా మాత్రమే సురక్షితంగా మిగిలాయి మిగతావన్నీ చంద్రపాతంతో, పొంగినపసిఫిక్ మహాసముద్రంలో మునిగిపోయాయి"

రష్యన్ సమష్టి వ్యవసాయ క్షేత్ర అధ్యక్షుడు కొంచెం వుత్తేజితుడై లేచి నిలబడి ఇలా అన్నాడు "నిద్రలో గడిచింది వంద సంవత్సరాలు గాని, రెండువందల సంవత్సరాలు గాని, మనం ఇకముందు ఏం చెయ్యాలో ఆలోచించాలి!"

చైనీస్ డాక్టర్ దాన్ని బలపరుస్తూ, "అసలు మానవుడి మొదటి అవసరం తిండి, ఇప్పుడు ఎట్లా లభిస్తుందో ఆలోచించాలి" అన్నాడు

ఇంగ్లీషు వనిత, "మనం ప్రయాణంచేసిన హెలికాప్టర్ గుహ వెనక పడివుండాలి మనం సురక్షితంగా వున్నామూ అంటే, అదీ వుండవచ్చునిగదా అనుకోవాలి? వెళ్ళి చూద్దాం అందులో కొన్ని" అని అంటోంది

ఆమె చెప్పీ చెప్పకముందే మేమంతా గుహ వెనకభాగానికి దారితీశాం దాదాపు రెండుమైళ్ళు నడిచాం ఒకచోట మంచు కొండలా పేరుకుని అప్పుడే కరుగుతోంది. మేం, చేతులతోనూ, రాళ్ళతోనూ, నాలుగైదు గంటలుసేపు కష్టపడి హెలికాప్టర్ పక్కద్వారాన్ని తియ్యగలిగాం అమెరికన్ మెకానిక్ లోపలికి వెళ్ళి



బండచాకిరీ

ఫోటో పెండ్యాల (ప్రకాశరావు పాలెం)

డబ్బాల్లో నిల్వవున్న పండ్లూ, మాంసం, ఆయుధాలు, ఇతర పనిముట్లు బయటపడేశాడు మేం ఓ బండమీద కూర్చుని డబ్బాలు ఊడగొట్టి యాశాం ఆహారపదార్థాలు ఏమీ చెడలేదు అప్పుడు తయారు చేసినట్టే వున్నాయి

రకరకాల జాతులకీ-మేమే ఏకైక ప్రతినిధులుగా మిగిలాం - ప్రకృతి విలయం కారణంగా, ఏకకుటుంబమైనాము విపరీతమైన ఆకలితో భోంచెయ్యసాగాం అమెరికన్ విమానంలో దొరికిన సిగరెట్టు లైటర్‌తో, నిప్పుచేశాడు ఇంగ్లీషువనిత కాఫీ పెట్టింది ఘుమఘుమలాడే కాఫీ తాగేసరికి మాకు ఏనుగుబలం వచ్చింది

మంచు పర్వతాకారం దాల్చి నుంచున్నాయి మా ఎదట, నిర్జీవ ప్రకృతి మా ముందు విశాలమై భోరుమంటూ కన్పిస్తూ వుంది ఈ డబ్బాతిండి సామాగ్రితో ఎన్ని రోజులు గడపగలం? ఈ మంచు కరిగేదెప్పుడు? సస్యాలు ఫలించే దెప్పుడు? మేము అందాకా బతికేదెట్లాగు?

నేను ప్రశ్నించాను ఒక నిమిషం అందరూ ఒకరి మొహాలు ఒకరం చూసుకున్నాం.

రష్యను వ్యవసాయకుడు తన జ్ఞాపకాల్ని నెమరువేసుకున్నాడు ఐదునిమిషాల సేపు తీవ్రంగా, జర్మన్ - యూదీయ శాస్త్రజ్ఞుడు తన జేబులు తడిమి చిన్న దూరదర్శిని ఒకటి పైకితీసి, దాని సాయంతో ఆకాశంవంక - సూర్యునివంక చూసి, తన గడియారాన్ని సరిచేసుకుంటున్నాడు

రష్యన్ గొంతు సవరించుకుని ఇలా అన్నాడు "నేనొకటి మాత్రం నమ్మకంగా చెప్పగలను రష్యాలో ఒకప్పుడు ఈ ఉత్తర ధృవప్రాంతంలో సస్యాలను పరిశీలించటానికి వెళ్ళాను అక్కడ అప్పుడే ఉధృతమైన చలికాలం గడిచి వసంతం వచ్చిందా బండరాళ్ళమీద మంచు కరిగిపోగానే కొన్నిరకాల కుక్కగొడుగులు మొలిచాయి చాలా పెద్దసైజువి! తింటానికి చాలా ఉపయుక్తమని అక్కడ నివసించే ఎస్కిమోలు అన్నారు నేను స్వయంగా తిన్నాను వండితే చిలగడ దుంపలలాగు వుంటాయి - ప్రస్తుతం మనం అదే స్థితిలో వున్నాం కనుక కొండమీద మనకు ఒక వారంలోగా అలాంటి కుక్కగొడుగులు లభిస్తాయని నా దృఢవిశ్వాసం, అంతే గాదు, ఎండాకాలం బాగా ముదిరేవరకొద్దీ

# వింతలోకం

ఆ ధృవప్రాంతంలో ఒకరకం తృణధాన్యం మూడునెలల పంట దానంతటదే - గడ్డి మొలిచినట్టు మొలిచి ఫలిస్తుంది గింజ రాగులు ఉన్నట్టు ఉంటుంది. అవికూడా మనకు కొండమీద కనిపించవచ్చు .."

## 6

హెలికాప్టర్ లోనుంచి బయట బడ్డ సామాన్లలో రెండు పిప్పళ్లు బోలెడంత మందుగుండు సామాగ్రి వుంది. వాట్ని ఏం చెయ్యటం అనే సమస్య వొచ్చింది.

అమెరికన్ మెకానిక్ అన్నాడు—"వాట్ని మనం జాగ్రత్తగా వుంచుదాం. ఆత్మరక్షణకు ఆయుధాలు చాలా అవసరం."

యూదు శాస్త్రజ్ఞుడు నవ్వాడు, అర్థస్ఫూర్తిగా. "ఇక్కడ ఉన్నవాళ్లం అరుగురం; మనలో మనకు ఇంతవరకూ ఎట్టి భేదాభిప్రాయాలుగాని రాలేదు. అట్లాంటప్పుడు ఆత్మసంరక్షణ దేన్నుంచి, ఎందుకనా కర్థం కావటంలేదు మిత్రమా!" అన్నాడు.

చైనీస్ డాక్టర్ అందుకున్నాడు. "మందుగుండు సామాగ్రికి, ఆయన నిఘంటువులో అర్థం అంతవరకే పరిమితమై వుండేది; అందు కాయన ఏంచేస్తాడు? మనం అటువంటి నిఘంటువులమీద ఆధారపడి - ఎప్పుడు ఎవరివల్ల ఏ ప్రమాదం వస్తుందోనని భయపడుతూ ఆయుధాలతో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టించుకుని, సదా ఇతరుల్ని అనుమానిస్తూ, అదే నాగరిక లక్షణ మనుకున్నాం! ఎంత భయానకంగా బ్రతికాము!"

అమెరికన్ తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు. ఈమాత్రం సత్యం అతనికి యింతకాలానికి బోధపడుతున్నదేమో!

రష్యన్ మిత్రుడు అమెరికన్ యువకుడి భుజంమీద ప్రేమగా తట్టి, "మనుషులు ప్రతిదాన్నీ తమ సౌఖ్యంకోసం, సౌభాగ్యం కోసమే సృష్టించారు ఆదిలో. కాని, రాను రాను స్వార్థం పెచ్చుమీరిపోయింది. కేవలం ఆత్మరక్షణకోసమే ఏర్పడ్డ ఆయుధాలు, మానవజాతి వినాశనానికి దారితీసేయి. మనుష్యులు ఒకరి కొకరు-ఏ విషయంలో కానీండి - దేనికి వ్యతిరేకులు వినారో, వారికో నా కర్థంకాదు; మానవుడు ప్రతి ఇతరుడి సహకారంతోమాత్రమే జీవించగలడనేది లక్షల సంవత్సరాల జీవకోటి పరిణామ చరిత్ర నిరూపించింది. ప్రతిదీ కృషితోనే గాని లభించదుగదా? అటువంటప్పుడే వైరుధ్యం ప్రబలింది. చాకిరి చెయ్యలేక చేయించుకునేవారు సుఖాల్ని గుత్తగొనటంతో, చాకిరి చేసేవార్ని బానిసల్ని చేయటం అవసరం అయింది. యజమానులు బానిసలకు లోలోపల భయపడుతూ, మానవశక్తికి సాధ్యంకాని ఆయుధాలతో, జాతులకు-జాతులను బానిసత్వంలో వుంచి, సుఖించసాగారు. మనం...తీవ్రంగా ఆలోచిస్తే—నిరంతరంసాగుతూవచ్చిన ఈ సంఘర్షణవల్ల నిర్మింపబడిన యీ నాగరికతా, ఆ పేరుతో చలామణీ అయ్యే చరిత్ర, యివి యావత్తూ నిరంతరయుద్ధాలతో, మానవత్వానికి కట్టిన సమాధులుగా మారిపోయింది. దాన్నించి మనం నేర్చుకోవలసింది - మానవుడు ప్రతి ఇతరుడ్ని తనతోపాటే గౌరవించి, వారి కష్టాన్ని గౌరవించి, ప్రకృతి సర్వసమానంగా ఇచ్చే ఫలాలను అందరమూ సమానంగానూ అనుభవించాలి అని!" అన్నాడు చాలా సహజంగా.

అమెరికన్ నవ్వుతూ "నిజమే" అన్నాడు.

నేను జిజ్ఞాసతో వింటున్నాను. ఇంగ్లీషు రచయిత్రి ప్రశాంతంగా గమనిస్తున్నది.

"ఇప్పుడేం చేయాలి ఆ మందుగుండు సామాగ్రిని?" అన్నాడు అమెరికన్ తుదకు.

రష్యన్ ప్రశాంతంగా నవ్వుతూ "మనం ఈ గాలి వెల్తురూ లేని గుహలో నివసించలేం. వేరే ఇల్లు కట్టుకోవాలి. దానికి రాళ్లు కావాలికదా? ఈ కొండని ఒకపక్క ఆ మందు పెట్టి పగలగొడదాం. ఆ రాళ్లు, బంకమన్ను పెట్టి ఇళ్లు కడదాం" అన్నాడు తన నిర్మాణాత్మకధోరణిని చక్కగా వ్యక్తపరచి.

అంతా ఆమోదించాం.

## 7

వారం రోజులకల్లా రష్యన్ వ్యవసాయకుడు ఊహించినట్టే కొండమీద పుట్టగొడుగులు విపరీతంగా మొలిచినాయి. ఉపయోగించే ముందు చైనీస్ డాక్టరు వాటిని పరీక్షించి, తినటానికి పనికివస్తాయని తేల్చాడు. కాని వాటిని వుడకేసుకు తినటానికి చాలా ముఖ్యమైన వస్తువు ఒకటి లేదు. ఉప్పు! ఉప్పు లేందే ఎలా? కొండలదిగువన అనేక ధాతువులుంటాయని శాస్త్రకారులు లోగడ చెప్పారు. అటువంటి ధాతువులలో ఉప్పుకూడా ఒకటే కదా?...

అంతా తలా ఒకమూలకెళ్ళి పరిశీలించసాగాం. భూమి ఈ ప్రళయంలో విపరీత వేగంతో పరిభ్రమిస్తుండగా రకరకాల ధాతువులు బయటపడినాయి. అట్లాంటి వాటిల్లో వుప్పు ఒకటి అది బ్రహ్మాండమైన బండలుగా పడివున్నది. మేం కావలిసినంత తెచ్చుకున్నాం.

భోజనాలయినాక ప్రతిరోజూ అనేక సమస్యలు గురించి చర్చించేవాళ్ళం.

రష్యను ఒకసారి అన్నాడు, ఈ భారతదేశం ఇతరులకి ఎన్నో వెలుగు బాటల్ని చూపించింది. మహామహులైనవారు ఎందరో ఇక్కడ జన్మించారు. మానవుడు అధోగతికి పోతూవుంటే వాళ్ళు నిజంగా మానవత్వం అంటే ఏమిటో ప్రపంచానికి విప్పి చెప్పారు...

నేను అందుకున్నాను. "కాని ఆ కాలంలో ఎవరువిన్నారు? భారతదేశంలో ఎవరూ ఆమాట వినిపించుకోలేదు. ఆ మహనీయులు చెప్పిన ప్రతి శాశ్వత సత్యానికి కళ్ళుమూసుకున్నారు; గౌతముడు గాంధి - వీళ్లు ఫోటోలలో మాత్రం మిగిలిపోయారు. వాళ్ళ ఉపదేశాలు లైబ్రరీలలో భద్రపరచబడ్డాయి..."

చైనీయ డాక్టర్ అందుకుని ఇలా అన్నాడు: "అప్పటి పరిస్థితులు అట్లాంటివి. స్వార్థపరులు సృష్టించి విడిచిన వర్గ సంఘర్షణలు, రంగుసమస్యల బలం ఎక్కువైంది. ఇతర ఏనీతికీ విలువలేని వాతావరణం అంతటా ఆవరించింది. ఇక మనం ఆ సూత్రాన్ని అమలుపరుస్తూ ఓ కొత్త లోకాన్ని సృష్టిద్దాం!"

ఇంగ్లీషు రచయిత్రి కొంచెం జాలిగా అన్నది: "ఈ శుభసమయంలో మనం, మన పూర్వుల్ని ఒక్కసారి తల్చుకుందాం. వాళ్ళు కష్టపడి నిర్మించిన సంస్కృతులకూ నాగరికతకూ చిహ్నాలుగా మిగిలిన మనం, వారు సంకుచిత స్వార్థాలతోనూ అర్థరహిత ఆవేశాలతోనూ కల్పించిన యుద్ధాల్ని, మానవ హత్యా కాండల్ని విస్మరించుదాం. భావిసంతతులకూ, అలాంటి ప్రేరణలను కలగనీయకుండా ఉన్నత మానవత్వాన్ని నేర్పుదాం. భవిష్యత్తు ఆశాజనకమై, భూలోకాన్నొక స్వర్గధామం చేయగలమని విశ్వసిద్దాం. మనుష్యులు తమ్ము తాము నమ్మలేని పరిస్థితులు ఏర్పడి, గంధకం పొటాషు, అణువు మొదలైనవాటిని వినాశకర శక్తులుగా వుపయోగించే దౌర్భాగ్య స్థితినుండి తప్పించుదాం. మన ముందు అనంత విశాలమైన ప్రకృతి పచ్చగా కనులపండువుగా కనిపిస్తోంది. అపారమైన ఖనిజసంపద లభ్యమౌతున్నది. పరు

# స్మృతిచిహ్నం

## సింగరాజు లింగమూర్తి

జీవితంలో అనుకోని సంఘటనలు ఎన్నో జరుగుతూంటాయి. కొన్ని ఆనందదాయకంగాను, కొన్ని సంతాపకరంగాను, మరికొన్ని ఆశ్చర్యకరంగాను ఉంటాయి. వీటిల్లో ఏదో ఒకటి జీవితంలో చవిచూడడం సంభవిస్తుంది. ఆయా సంఘటనలు అప్పుడప్పుడు కండ్లకు కట్టినట్టు అవుపిస్తూ ఉంటాయి

"మాటఒకటి ఉండాలి మహ్రాజ్... డబ్బుదేముంది – ఇవాళ్ళ వస్తుంది రేపు పోతుంది" అప్పుడప్పుడూ ఇప్పటికీ రామం చెవుల్లో ఆ మాటలు ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. ఆ మాటలు స్ఫురణకు వచ్చినప్పుడల్లా మనసు వికలమౌతూ ఉంటుంది. ఓ క్షణం దిగాలుపడి కూర్చుంటాడు అశాంతితో ఒక్క నిట్టూర్పు విడుస్తుంటాడు.

* * *

ఆరోజు రామం ఇంట్లో బియ్యం నిండుకున్నాయి చేతిలో డబ్బులేదు. నెలాఖరు రోజులవి. ఎంతలేదన్నా ఆరు రోజులు గడవాలి జీతం రావడానికి. "సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేప్పుడు ఏ స్నేహితుడి నైనా చేబదులు అడిగి తెస్తాలే" అని ఆఫీసుకు వచ్చేప్పుడు రాధతో చెప్పివచ్చాడు. ఎన్నడూ అడగనివాడు తోటి గుమాస్తాల్లో ఇద్దరు ముగ్గుర్ని అప్పడిగిచూశాడు. "నెలాఖరులో మనబోటి గుమాస్తాలదగ్గర అయిదు రూపాయలు ఎలాఉంటాయి బ్రదర్!" అని పెదిమి విరిచారు. 'ఎలాగా' అని ఆలోచనలో పడ్డాడు రామం. జీతం రాగానే వెచ్చాలతోపాటు నెలకు సరిపడే బియ్యం కూడా తెచ్చి ఇంట్లోపోశాడు. మధ్యలో బంధువు తాకిడీ ఎక్కువ అవడంవల్ల బియ్యం తగ్గిపోయాయి. ఏ ఆభరణమైనా అమ్మి జీతం వచ్చిందాకా గడుపుకుందామన్నా, రాధ మెడలోని మాంగళ్యం తప్ప మరే వస్తువూ లేదు. ఏమీ పాలుపోక అలాగే మథన పడుతూ ఇంటికి వచ్చాడు.

"పిల్లలకు అన్నాలవేళ అవుతున్నదండీ ....మరి కాఫీతాగి బజారుకు వెళ్ళివస్తారా?" అంది రాధ.

"డబ్బెక్కడా దొరకలేదు రాధా!" దిగులుగా అన్నాడు రామం.

"మరేలాగండీ...ప్రొద్దున ఖాళీ సీసాలు అమ్మితే ముప్పావులా వచ్చింది. అవి పెట్టి తెండి, ఎన్నొస్తే అన్ని. రే పెక్కడైనా చూద్దురుగాని" అందామె

రామం కాఫీతాగి సంచీ, డబ్బులూ తీసుకొని బయలుదేరాడు. మామూలుగా తాను బియ్యం తీసుకొనే చోటుకే వెళ్ళాడు. రామాన్ని చూడ్డంతోనే "ఆయియే సాబ్ ...అచ్ఛా చావల్ హై" అంటూ ఆహ్వానించాడు దుకాణందారు

ఇదే దుకాణంలో తను ఎన్నోసార్లు బియ్యం కొన్నాడు. కనీసం అయిదురూపాయలకు తక్కువగా ఎన్నడూ కొనలేదు. ఇప్పుడెలా కొనడం? అనుకున్నాడు. భార్య ఇచ్చిన పన్నెండణాలు పెట్టి అదే దుకాణంలో బియ్యం కొనడానికి అతని అభిమానం దెబ్బతినింది. ఇంత తక్కువగా తను బియ్యం కొంటే ఈ వర్తకుడు తన నేవిధంగా భావిస్తాడో? అని భిడియపడ్డాడు. వేరే దుకాణానికి పోయినా బాగుండేది అని కూడా అనుకున్నాడు రామం. కాని, అలవాటు ప్రకారం అక్కడకు తనకు తెలియకుండానే వచ్చాడు. సరే...ఒకళ్ళు అనుకునేదేమిటి అని సరిబుచ్చుకొని, ఆ వర్తకుని చేతిలో ఆ చిల్లర డబ్బులు పడేసి, ఎన్నొస్తే అన్నే ఇవ్వమన్నాడు. ఆ వర్తకుడు ఓసారి రామం మొహంలోకి చూశాడు. బిడియంతో రామం మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు. రామం మొహంలో ఎటువంటి భావాలను గుర్తించగలిగాడో యేమో, "మీకీ ఎన్ని బియ్యం పట్టీహుంటే అన్నీ తీస్కోండి మహ్రాజ్ ...డబ్బుకీ ఏం ఫర్వాలేద్" వచ్చీరాని తెలుగులో అన్నాడా వర్తకుడు. అతని మాటలు రామాన్ని ఆశ్చర్యపరిచాయి. ఆ వర్తకుడు ఇలా అప్పిస్తాడని అతనెప్పుడూ ఆశించలేదు. అంతకుముందు ఒకసారి రెండుసార్లు తాను బియ్యం కొంటుంటే, ఎవరోవచ్చి అప్పు అడిగితే ఇవ్వనుపొమ్మని ఖండితంగా చెప్పాడు. అటువంటివాడు తనకు అప్పెలా ఇసానంటున్నాడు? తనమీద నమ్మకం ఏమిటి? తను ఎక్కడుంటాడో, ఏంచేస్తాడో కూడా ఈ వర్తకుడికి తెలియదే అందులో ఇతనిది స్థావరమైన దుకాణం కాదు. బజారులో ఒక ఓరగాకూర్చుని బియ్యంమాత్రమే అమ్మ

---

తియ్యని అమృతంలాంటి జలాలను అందిస్తున్నాయి వాటిని మనం నిష్కల్మషమైన మనస్సుతో వినియోగించుకొందాం జీవితం అంటే సంఘర్షణ కాదని;.. జీవితం అంటే 'పొట్టతిప్పలు' మాత్రమే కాదని; జీవితం దుఃఖభాజనం కావవసరం లేదని; జీవితం అంటే ప్రతి ఒకరి సహకారంతో అందరూ ఆనందంగా జీవించటం అనీ; కష్టించి సాధించి, అనుభవించటమనీ; మరణం తథ్యమైనా, దాన్ని బలవంతంగా తెచ్చుకోటం కాదనీ, మనం మన భవిష్యత్ సంతతులవారికి చెబుదాం;" అన్నది: ఆనంద పారవశ్యంవల్ల ఆమె నయనాలు అశ్రుపూరితాలైనాయి

నాటి నానాదేశసమితి ప్రతినిధులుగా మిగిలిన మా ఆరుగురి కళ్లూ చెమ్మగిల్లాయి

★


కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితము:

సలహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం. తూర్పుగోదావరి

సకల దంత వ్యాధులకు

కోతిమార్కు

నల్ల పండ్లపొడి



ప్రతిచోట దొరకును.

నోగి అండ్ కో., బొంబాయి-4

మద్రాసు బ్రాంచి:

87, చైనాబజార్ రోడ్, మద్రాసు-1